గద్వాల మండలంలోనిఎర్రవల్లిలో మద్దిలేటిస్వామి ఆలయ ముఖద్వారాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

బీఆర్ఎస్‌ను ఆదరిస్తేనే రాష్ట్రం సుభిక్షం

● నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

అభిలాశ్‌రావుతో కలిసి మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

చిన్నంబావి, ఏప్రిల్ 6 : గత బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండేదని, ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలని నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలోని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాశ్‌రావు స్వగృహంలో శనివారం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భేటి అయ్యారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ ఎంపీగా ప్రజలు ఎన్నుకొని పార్లమెంట్‌కు పంపిస్తే నాగర్‌కర్నూల్ వాణి ఢిల్లీలో వినిపిస్తానని , పేదల అభివృద్ధి కోసం అంకిత భావంతో పనిచేసి చూపిస్తానన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రెండు కూడా ప్రజలను నట్టేటా ముంచేందుకు కార్పొరేట్ శక్తులతో చేతులు కలిపాయన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మద్దిలేటి, బ్రహ్మయ్య, ప్రకాశ్, జింకల రమేశ్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరికీ వందరోజుల పని కల్పించాలి

సంకాపురంలో కూలీలతో మాట్లాడుతున్నడీ ఆర్డీవోన ర్సింగరావు

అయిజ, ఏప్రిల్ 6: వేసవి దృష్ట్యా జాబ్‌కార్డులు కలిగిన ప్రతిఒక్కరికీ వంద రోజుల పని కల్పించాలని డీఆర్డీవో నర్సింగరావు ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. శనివారం మండలంలోని సంకాపురం, బింగిదొడ్డిలో పర్యటించి, ఉపాధి హామీ పనులు, నర్సరీలను పరిశీలించి, తాగునీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాల్లో వసతులు కల్పించాలన్నారు. తాగునీరు, షేడ్‌నెట్, ఓఆర్ఎస్ పాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికీ రూ.3వందల కూలీ పడే విధంగా కొలతలు ఇచ్చి పని చేయించాలన్నారు. పనికి వస్తున్న జాబ్‌కార్డుదారులకు వంద రోజుల్లో రూ. 25వేల నుంచి రూ.30వేల వరకు వేతనం వచ్చేటట్లు కొలతలు ఇచ్చి పని చేయించాలని ఆదేశించారు. సంకాపురంలో ఉపాధి హామీ పనులు పరిశీలించి, మట్టికట్టల పనితీరును ప్రశంసించారు. ఉపాధి హామీ కూలీలతో పనులు జరుగుతున్న విధానంపై మాట్లాడారు. తాగునీటి సమస్యలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నర్సరీల్లో మొక్కల ఎదుగుదలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండల తీవ్రత దృష్ట్యా మొక్కలు ఎండకుండా షేడ్‌నెట్‌లు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటయ్య, జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీనివాస్, ఏపీవో రాజేశ్‌లాల్ నాయక్, టీఏలు అశోక్, భాస్కర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నిర్దిష్ట కొలతలతో పనులు చూపించాలి

గద్వాల రూరల్, ఏప్రిల్ 6 : ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు డీఆర్‌డీవో నర్సింగ్‌రావు తెలిపారు. శనివారం తన చాంబర్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఉపాధి కూలీలకు ఎక్కువ కూలి వచ్చేవిధంగా 40మందితో ఒక గ్రూపు చేసి వారికి నిర్దిష్ట కొలతలతో పనులు చేయిస్తున్నామన్నారు. గతేడాది జిల్లాలో ఈ సమయంలో 6,793మంది పనిచేయగా ఇప్పుడు 29,069 మంది కూలీలు పనులకు వస్తున్నారని వివరించారు. రైతులకు ఉపయోగపడే నీటి నిల్వలు, భూ అభివృద్ధి పనులు, పాటు కాల్వలు, కాల్వలో పూడికతీత పనులు ఇలా 56 రకాల పనులు చేయిస్తున్నట్లు వివరించారు. కూలీలు అధిక సంఖ్యలో హాజరై ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆలయంలో చోరీ

మల్దకల్, ఏప్రిల్ 6 : మండల కేంద్రంలోని శేషదాసుల కట్ట ఆలయంలో శనివారం చోరీ జరిగిన ఘటన చోటు చేసుకున్నది. శేష దాస వంశస్థుడైన ధీరేంద్ర దాస్ కథనం ప్రకారం స్వామివారి వెండి ముక్కు, చెవులు, మొలతాడు, వెండి బృందావనం, వెండి హారాలు, వెండి ముత్యాల హారాలు ఇంకా ఇతర వెండి సామగ్రిని మొత్తం 120 తులాల అభరణాలు దొంగిలించారన్నారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

గద్వాల అర్బన్,ఏప్రిల్ 6 : అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్న ఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్నది. గద్వాల టౌన్ ఎస్సై శ్రీనివాస్ కథనం ప్రకారం .. విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీకి చెందిన శివ ఇంట్లో తనిఖీలు చేపట్టగా 10క్వింటాల రేషన్ బియ్యం పట్టుబడినట్లు తెలిపారు. అనంతరం బియ్యాన్ని సీజ్ చేసి పౌరసరఫరా అధికారులకు అప్పగించి శివపై కేసు నమోదుచే సినట్లు ఎస్సై తెలిపారు.

గ్రామాల్లో తాగునీటి సమస్య రావొద్దు

● జిల్లా ప్రత్యేకాధికారి శృతి ఓజా, కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

వనపర్తి, ఏప్రిల్ 6 : జిల్లాలోని ఏ ఒక్క గ్రామంలో కూడా తాగునీటి సమస్య రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ప్రత్యేకాధికారి (రాష్ట్ర ఇంటర్‌మీడియట్ విద్యా బోర్డు డైరెక్టర్, కార్యదర్శి) శృతి ఓజా ఆదేశించారు. శనివారం ప్రత్యేకాధికారి జిల్లాలో పర్యటించారు. అనంతరం కలెక్టరేట్‌లో మిషన్‌భగీరథ ఇంజినీర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలతో తాగునీటి సరఫరాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి డిమాండ్ ఎంత ఉంది, సరఫరా ఎంతా అనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా పైపు లీకేజీలుంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. ఎస్‌డీఎఫ్ ద్వారా మిషన్ భగీరథ కోసం మంజూరైన పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. నీటి అవసరాన్ని బట్టి ప్రైవేట్ బోరు బావులు సైతం లీజుకు

అధికారులతో సమీక్షిస్తున్న ప్రత్యేకాధికారి శృతి ఓజా

తీసుకొని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రెండు నెలలుగా తాగునీటి సమస్య తలెత్తకుండా క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. తాగునీటి సమస్యలపై వాట్సాప్ గ్రూప్ ద్వారా సమస్య తెలుసుకొని పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.

వాస్తవిక లెక్కలు అందించాలి

తాగునీటి సమస్యలపై క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవిక నివేదికలను అందించాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ నందలాల్ పవార్ అధికారులను హెచ్చరించారు.

మౌలిక వసతులు కల్పించాలి

పాఠశాలలు పునఃప్రారంభం అయ్యేలోగా పాఠశాలలో అన్ని మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కలెక్టర్ సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమం పై కమిటీ సభ్యులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న సమస్యలు గుర్తించి వాటిలోని మౌలిక సదుపాయాలను కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా సమావేశాల్లో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, ఎం. నగేశ్, మిషన్ భగీరథ ఈఈ మేఘారెడ్డి, రోడ్డుభవనాలు కార్యనిర్వాహక ఇంజినీరు దేశ్యానాయక్, ఉప గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగేంద్ర, అధికారులు పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం

వనపర్తి టౌన్, ఏప్రిల్ 6 : ఓటుహక్కు ప్రజాస్వామ్యంలో పౌరులకు రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధం అని దానిని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం ఓటుహక్కు వినియోగంపై ఓటర్లకు అవగాహన కల్పించేందుకు పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుంచి 5కే రన్‌ను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలన్నారు. అనంతరం ఓటుహక్కుపై అవగాహన కల్పించేందుకే ప్రత్యేకంగా తయారు చేసిన పాటల సీడీని ఆవిష్కరించారు. ఈ ర్యాలీ పాలిటెక్నిక్ కళాశాల నుంచి ప్రారంభమై కొత్తబస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా, బాలుర జూనియర్ కళాశాల వరకు కొనసాగింది. ర్యాలీలో యువకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఓటు ప్రాధాన్యతపై పాటలు, స్లోగన్స్ నిర్వహించగా ప్రజలకు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గం గ్వార్, నగేశ్, నోడల్ అధికారి మహేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారులు లక్ష్మీబాయి. నుషిత, ఏవో భానుప్రకాశ్, అధికారులు ఉన్నారు.

జెండా ఊపి 5కే రన్‌ను ప్రారంభిస్తున్న వనపర్తికలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

మేము ఓటు వేస్తామని విజయ చిహ్నం చూపుతున్న అంగన్‌వాడీ సిబ్బంది

ఆరోగ్యంపై అవగాహన ఉండాలి

గద్వాలటౌన్, ఏప్రిల్ 6 : ప్రతిఒక్కరూ తమ ఆరోగ్యంపై జాగ్రత్త, అవగాహన కలిగి ఉండాలని ఎంఏఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కలందర్‌బాషా అన్నారు. శనివారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాకేంద్రంలోని ఎంఏఎల్‌డీ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమతుల్య ఆహారం, సరైన నిద్ర మనిషికి అవసరమన్నారు. వ్యాయామం, యోగా తప్పక చేయాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు కృష్ణమూర్తి, హెల్త్ క్లబ్ కన్వీనర్ వెంకటేశ్వరమ్మ, హరినాథ్, ఎల్లస్వామి పాల్గొన్నారు.

కారు-బైక్ ఢీ : డ్రైవర్‌కు గాయాలు

మదనాపురం, ఏప్రిల్ 6 : ఆగి ఉన్న బైక్‌ను కారు ఢీకొట్టిన ఘటన శనివారం మండలంలో చోటు చేసుకున్నది. ఎస్సై శేఖర్‌రెడ్డి కథనం ప్రకారం మండలం లోని దంతనూరు శివారులో ప్రధాన రోడ్డుపై చెట్లకు నీళ్లు పడుతున్న వాటర్ ట్యాంకర్‌ను ఓవర్‌టాక్ చేయబోయిన కారును ఎదురుగా వస్తున్న మరో కారు ఢీకొనడంతో అదుపు తప్పి రోడ్డు పక్కన ఆగి ఉన్న బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాములుకు చెందిన బైక్ పూర్తిగా ధ్వంసం కాగా కారు డ్రైవర్ మోహన్‌రెడ్డికి స్వల్పంగా గాయలయ్యాయి.

రోడ్డు ప్రమాదంలో ఎంపీడీవోకు ..

పెద్దమందడి, ఏప్రిల్ 6 : రోడ్డు ప్రమాదంలో పెద్దమందడి ఎంపీడీవోకు తీవ్ర గాయాలైన ఘటన శనివారం చోటు చేసుకున్నది. ఎంపీవో శ్రీరాంరెడ్డి తెలిపిన కథనం ప్రకారం మండలంలోని మద్దిగట్లలో కొనసాగుతున్న ఉపాధిహామీ పనులను ఎంపీడీవో సద్గుణ తనిఖీ చేసి పంచాయతీ కార్యదర్శి సతీశ్ బైక్‌పై తిరిగి వస్తుండగా అడవి పంది బైక్‌కు అడ్డు వచ్చి తగలడంతో బైక్‌పై ఉన్నవారు కిందపడిపోయారు. దీంతో ఎంపీడీవో తీవ్రగాయాలు కావడంతో వెంటనే మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ప్రథమ చికిత్స నిర్వహించిన మహబూబ్‌నగర్ జిల్లా దవాఖానకు తరలించినట్లు ఎంపీవో తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

పెబ్బేరు, ఏప్రిల్ 6: 44వ నెంబరు జాతీయరహదారిపై పెబ్బేరు మండలంలోని రంగాపురం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందాడు. తలకు హెల్మెట్ ధరించినప్పటికీ ప్రమాద తీవ్రత అతడి ప్రాణాన్ని కాపాడలేక పోయింది. హెల్మెట్ పగిలిపోయి తల ఛిద్రమై అతడు అక్కడికక్కడే మృతిచెందిన ఘటన ప్రయాణికులను కలచి వేసింది. ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి కథనం ప్రకారం కర్ణాటక రాష్ట్రం బళ్లారికి చెందిన వినాయక (25) హైదరాబాద్ నుంచి బళ్లారికి బైక్‌పై వెళ్తూ రంగాపురం వద్ద ప్రమాదానికి గురయ్యాడు. అతడి వాహనం అదుపు తప్పి ముందు వెళ్తున్న మరో బైకును తర్వాత రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టి పడిపోయింది. కింద పడిపోయిన అతని తలపై నుంచి భారీ వాహనం వెళ్లడంతో హెల్మెట్ సైతం ముక్కలై క్షణాల్లో ప్రాణాలు పోయాయి. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

బోరు వేయించిన ఎమ్మెల్యే

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 6: మండలంలోని ఉప్పర్‌పల్లి గ్రామంలో తాగునీటి ఎద్దడిని తీర్చేందుకు బోరుబావిని వేయించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్య ఉందని సింగిల్‌విండో డైరెక్టర్ సాయిచరణ్‌రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే ఆయన స్పందించి బోరుబావిని వేయించి మోటరు, పైపులు కూడా ఇప్పించారన్నారు. మోటర్, పైపులను శనివారం బోరుబావిలో దించినట్లు గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

బడికి రూ.12వేల నగదు వితరణ

మదనాపురం, ఏప్రిల్ 6 : మండలంలోని కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండే వంట మనిషికి ప్రభుత్వం నుంచి వచ్చే డబ్బులు సరిపోవడం లేదని హెచ్ఎం ఇటీవలే గ్రామస్తుల దృష్టికి తీసుకొచ్చారు. గ్రామానికి చెందిన సుక్క మాసన్న నెలకు వెయ్యి చొప్పున సంవత్సరానికి రూ.12వేలు అందిజేస్తానని చెప్పి శనివారం హెచ్ ఎంకు నగదును అందజేశారు.

చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవం

వనపర్తి, ఏప్రిల్ 6 : వనపర్తి పట్టణంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు రాజీనామా అనంతరం నాటకీయ పరిణమాల మధ్య నూతనంగా చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్నికల ప్రత్యేకాధికారి, ఆర్డీవో పద్మావతి వెల్లడించారు. మున్సిపాలిటీలో మొత్తం 33మంది కౌన్సిలర్లు ఉండగా 23 మంది కౌన్సిలర్లు ఎక్స్‌ఆఫీషియాగా మెంబర్‌గా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరయ్యారు. మెజార్టీ సభ్యులు హాజరుకావడంతో ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ సమక్షంలో శనివారం నిర్వహించిన సమావేశంలో కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్‌గా పుట్టపాకల మహేశ్, వైస్ చైర్మన్‌గా పాకనాటి కృష్ణయ్యను ప్రతిపాదించి బలపర్చారు. ఎన్నిక ఏకగ్రీవం కావడంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి వారిని చైర్మన్, వైస్ చైర్మన్లుగా వెల్లడించారు.అనంతరం వారితో ఎమ్మెల్యే సమక్షంలో నియమాక పత్రాలను అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. సమావేశంలో వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్‌చైర్మన్‌మహేశ్‌కుని యమాక పత్రం అందజేస్తున్న ఆర్‌వో పద్మావతి, ఎమ్మెల్యే మేఘారెడ్డి

చమన్‌ఖాన్‌దొడ్డిని వదిలేదిలేదు

● తేల్చి చెబుతున్న గ్రామస్తులు
● వివరాలు సేకరిస్తున్న రెవెన్యూ అధికారులు

గట్టు, ఏప్రిల్ 6 : పుట్టి పెరిగి పెద్ద చేసిన కన్నతల్లిలాంటి పల్లెను ప్రాణం పోయినా వదిలేదిలేదని మండలంలోని చమన్‌ఖాన్‌దొడ్డి గ్రామస్తులు తేల్చి చెబుతున్నారు. గ్రామంలో ఏండ్ల కిందనే ఇండ్లు నిర్మించుకుని, ప్లాట్లు కొనుగోలు చేసుకుని ప్రశాంతంగా జీవిస్తుంటే అప్పుడప్పుడు వకీళ్లు, పోలీసులు తమ గ్రామానికి వచ్చి మీరుంటున్న ఊరు భూమి ఈ ముగ్గురుదేనంటూ వారిని చూయిస్తూ ఊరు వదిలి వెళ్లాలని హుకుం జారీ చేస్తున్నారంటూ వాపోతున్నారు. తాజాగా పదిరోజుల కిందట పోలీసులతో వచ్చిన కొందరు ఊరు భూమి తమదని కోర్టు తీర్పు తమకు అనుకూలంగా వచ్చిందంటూ ఊరు ఖాళీ చేసి వెళ్లిపోవాలని ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

జరిగింది ఇదీ..

చమన్‌ఖాన్‌దొడ్డిలోని 129 సర్వే నెంబర్‌లో ఎ.11.03గుంటల భూమి ఉన్నట్లు రికార్డుల్లో చూపిస్తోంది. పట్టాదారుగా అల్లాది కుమారుడు హుస్సేని పేరు ఉంది. ఇదిలా ఉండగా ఈ సర్వే నెంబర్ భూమిలోనే చమన్‌ఖాన్ దొడ్డి గ్రామస్తులు ఇండ్లు నిర్మించుకున్నారు. మసీదుతో పాటు సీసీరోడ్లు, విద్యుత్ స్తంభాలు ఉన్నాయి. అదేవిధంగా దీని సమీపంలోనే 127 సర్వేనెంబర్‌లో పాఠశాలను ఏర్పాటుచేశారు. దీనికి ఓ దాత భూమిని విరాళంగా ఇచ్చాడు.

సాదా కాగితాలతో కొన్నాం..

గ్రామస్తులు సాదాకాగితాలపై 129 సర్వే నెంబర్‌లోని భూమిని ఇండ్ల నిర్మాణాలకు ఏండ్లకిందటే కొన్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి సాదాకాగితాన్ని ఒకరు చూపించారు. కాగా 129 సర్వే నెంబర్‌లోని ఇందు వాసికి చెందిన గిరిజా శంకర్‌గౌడ్ సాదాకాగితం ద్వారా కొనుగోలు చేసినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఆయన ద్వారా గ్రామస్తులు ఇండ్ల నిర్మాణాలకు స్థలాలను సాదాకాగితాల ద్వారా కొనుగోలు చేసినట్లు చెబుతున్నారు.

వాస్తవాలను ఉన్నతాధికారులకు నివేదిస్తాం

గద్వాల ఆర్డీవో రాంచందర్ తాసీల్దార్ సరితారాణితో కలిసి చమన్‌ఖాన్‌దొడ్డిని శనివారం సందర్శించి గ్రామస్తులతో మాట్లాడారు. ఇంటి స్థలాల కొనుగోలు, నిర్మాణాల అనుమతులపై ఆరా తీశారు. వీటికి సంబంధించి డాక్యుమెంట్లను అందజేయాలని స్థానికులను కోరారు. కొంత గడువు ఇస్తే అన్ని డాక్యుమెంట్లను చూపిస్తామని గ్రామస్తులు ఆర్డీవోను కోరారు. దీనిపై సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తానని ఆర్డీవో స్పష్టంచేశారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న ఆర్డీవో రాంచందర్

ప్రజలకుమెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

● డీజీఎం సుధాకర్

బ్యాంక్ ఆఫ్ బరోడా శాఖను ప్రారంభిస్తున్న డీజీఎం

గద్వాల, ఏప్రిల్ 6 : ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా జిల్లా కేంద్రంలో 61వ నూతన బ్యాంక్‌ఆఫ్‌బరోడా బ్రాంచ్‌ను ప్రారంభించినట్లు హైదరాబాద్ నెట్‌వర్క్ డీజీఎం సుధాకర్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని బీరెళ్లి చౌరస్తాలో బ్యాంక్‌ఆఫ్‌బరోడా నూతన శాఖకు శనివారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వినియోగదారులు బ్యాంకులను ఆదరించి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ టీవీఎస్ శర్మ, లీడ్ బ్యాంక్ మేనేజర్ అయ్యపురెడ్డి, బ్రాంచ్‌మేనేజర్ భీంరెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

అమరచింత, ఏప్రిల్ 6 : కాంగ్రెస్ ప్రభుత్వం , సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ రాజు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, బీఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షుడు కేటీఆర్, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన రైతుభరోసా, రెండు లక్షల రూణమాఫీతో ఆరు గ్యారెంటీల్లో ఉన్న హామీలను వెంటనే అమలు చేయాలని శనివారం తాసీల్దార్ షేక్‌చాంద్‌పాషాకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఆర్ఐకివిన తిపత్రంఅం దజేస్తున్నబీఆ ర్ఎస్‌నా యకులు

పదవులననుభవించిపా ర్టీని వీడడం సరికాదు

మదనాపురం, ఏప్రిల్ 6 : బీఆర్ఎస్ ప్రభుత్వంలో పార్టీ గుర్తుపై గెలిచి పదవులు అనుభవించి ఇప్పుడు వెన్నుపోటు పొడిచి పార్టీని వీడడం సబబుకాదని జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ అన్నారు. మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం నాయకులతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన ఎంపీపీ పద్మావతి, ఎంపీటీసీలు శరత్‌రెడ్డి, కురుమన్న, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్‌నారాయణ, రవీందర్‌రెడ్డి తదితరులను ఉద్దేశించి మాట్లాడారు. పార్టీవీడిన వారు తక్షణమే పదవులకు రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యాదగిరి, కో-ఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, గ్రామాధ్యక్షుడు బాలకృష్ణ, సింగిల్‌విండో వైస్ చైర్మన్ శ్రీనివాసులు, ఎంపీటీసీలు సరస్వతి, రాములు, మాజీ సర్పంచులు, నాయకులు అచ్యుతారెడ్డి, వెంకటేశ్, శ్రీనివాసులు, కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెడ్పీటీసీ కృష్ణయ్య

అందరికీ సమన్యాయం

● ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి రజిని

వనపర్తి టౌన్, ఏప్రిల్ 6 : చట్టం దృష్టిలో అందరూ సమానమని అందరికీ సమాన న్యాయం అందించడమే లోక్ అదాలత్ సంస్థ లక్ష్యమని జిల్లా కార్యదర్శి , సీనియర్ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి రజిని అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో లోక్ అదాలత్ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు మాట్లాడారు.అదేవిధగా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ఆహార పదార్థాల ప్రదర్శనలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కళాశాల ఎన్‌సీసీ ఆధ్వర్యంలో మాతా శిశు రక్షణ ప్రభుత్వ దవాఖాన వద్ద అంబలి కేంద్రాన్ని జడ్జి పరిశీలించారు. కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు శ్రీనివాసులు, వైద్యురాలు నదీయా, న్యాయవాదులు శ్రీదేవి, రియాజ్, అధ్యాపకులు సునీత, రామకృష్ణ, సురేందర్‌రెడ్డి, శంకర్, వెంకటస్వామి, రఘు, మల్లయ్య, ఉమాదేవి, ధాంసింగ్, ఓబులేశ్, లోక్ అదాలత్ సిబ్బంది ఉన్నారు.

తాగునీటి సమస్యలు తలెత్తొద్దు

● గద్వాల కలెక్టర్ సంతోష్

అధికారులతో మాట్లాడుతున్నకలెక్టర్ సంతోష్

గద్వాల, ఏప్రిల్ 6 : జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంతోష్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్‌తో కలిసి తాగునీటి సరఫరా అంశంపై శనివారం కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం జరిగిన సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై చేపట్టిన పురోగతిని అధికారుల ద్వారా తెలుసుకున్నారు. వచ్చే రెండు నెలల్లో ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప